జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 8-6-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 362 పేజీలు: 4 వెల : రూ.7

* జీఎస్టీ, ఐటీ మౌనం ఎందుకు? * కళ్లు తెరిచిన కమీషన్లు
* మూతపడిన పన్నుల వసూళ్లు! * పట్టపగలు దోపిడీ..
* పాలకుల నిద్ర వీడేదెప్పుడు? * అంతులేని అక్రమ వ్యాపారం
* అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం!




# గుడ్డు పేరుతో.. గుత్తాధిపత్యం!



శ్రీకాకుళం, జూన్ 7 (వార్త): శ్రీకాకుళం నగరంలో బాలాజీ ఎగ్ సెంటర్ పేరుతో సాగుతున్న ఓ వ్యాపారం, వాణిజ్య శాఖ, మున్సిపాలిటీ, జీఎస్టీ, ఆదాయ పన్ను శాఖల నిర్లక్ష్యాన్ని కళ్ళకు కట్టినట్లు చూపుతోంది. కేవలం గుడ్ల అమ్మకాలకే పరిమితం కాని ఈ దుకాణం, మినీ మార్కెట్‌గా అవతరించి కోట్లలో లావాదేవీలు నిర్వహిస్తున్నా అధికారిక రికార్డుల్లో మాత్రం "ఖాతా ఖాళీ" అన్న చందంగా ఉంది. ఇది కేవలం వ్యాపార నియమాలను ఉల్లంఘించడమే కాదు, పన్ను ఎగవేత, అనుమతులు లేని నిల్వలు, ప్రజల ఆరోగ్యానికి హానికరమైన పదార్థాల విక్రయాలకు పాల్పడుతున్నట్లు స్పష్టమవుతోంది.

## కళ్ళకప్పిన వ్యాపార వేగం.. కోట్లు వసూలు, ఖాతాల్లో ఖాళీ!

బాలాజీ ఎగ్ సెంటర్ కేవలం గుడ్ల దుకాణం కాదని, లైసెన్సు లేకుండా మిఠాయిలు, కూల్ డ్రింక్స్, ఇతర ప్యాకేజ్డ్ ఆహార వస్తువులను హెూల్‌సేల్‌గా విక్రయిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యాపారి పెద్దమొత్తంలో నగదు లావాదేవీలు చేస్తున్నా, ఆదాయ పన్ను శాఖకు అతని పేరుగానీ, పాన్ నంబరుగానీ తెలియకపోవడం ఆశ్చర్యకరం. లావాదేవీలన్నీ నగదు రూపంలోనే జరగడం వల్ల పన్ను ఎగవేతకు పాల్పడుతున్నాడనే అనుమానాలు బలపడుతున్నాయి.

## గుడ్డు లెక్కే ఇది అయితే?

గుడ్ల విక్రయం ద్వారానే ఈ షాపు రోజుకు సుమారు రూ. 3,000 లాభం ఆర్జిస్తుందని, అంటే నెలకు రూ. 1 లక్ష, ఏడాదికి రూ. 12 లక్షల ఆదాయం వస్తుందని అంచనా. ఇది కేవలం గుడ్ల అమ్మకాల లెక్క మాత్రమే! మిగిలిన ఫుడ్ ఐటమ్స్, స్వీట్లు, డ్రింక్స్, భారీగా విక్రయించే బిస్కెట్లు అన్నీ కలిపితే వార్షిక టర్నోవర్ రూ. 1 కోటికి పైగానే ఉండొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ భారీ టర్నోవర్‌పై జీఎస్టీ, ఆదాయ పన్ను లెక్కలు ఎక్కడా లేకపోవడం విస్మయానికి గురిచేస్తోంది.

## చెక్కుల్లేని సరఫరా వ్యవస్థ

ఈ దుకాణానికి సరుకులను సరఫరా చేసే సంస్థలలో కావ్య ఏజెన్సీస్ (శ్రీకాకుళం), శబరి ట్రేడర్స్ (కొత్తూరు), విశాఖ గ్లూకోజ్ కేంద్రం (ఎల్.ఎన్.పేట) ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సరఫరాదారుల నుండి వస్తున్న సరుకులకు సంబంధించి ఇన్‌వాయిస్ లెక్కలు, జీఎస్టీ చెల్లింపు వివరాలు, వాహన రవాణా వివరాలు ఇప్పటివరకు ఎక్కడా నమోదు కాలేదని సమాచారం. అంటే, సరుకు దిగుమతి నుండి అమ్మకం వరకు అన్నీ "పేపర్‌లెస్ ట్రాన్సాక్షన్స్" ద్వారానే జరుగుతున్నట్లు స్పష్టమవుతోంది. దీనిపై జీఎస్టీ, వాణిజ్య శాఖల తనిఖీలు తప్పనిసరి కావాల్సింది.

## ఇంటి పేరుతో గోడౌన్లు.. కనపడని నిల్వలు

ఈ వ్యాపారికి చిత్తరంజన్ వీధిలోని ఇంట్లో ఒక గోడౌన్, పెద్దబరాటం వీధిలో మరో గోడౌన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రెండు చోట్లా వేలాది రూపాయల విలువైన స్టాక్ నిల్వ ఉంటున్నా, వాటికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవు. ఫుడ్ సేఫ్టీ శాఖ, మున్సిపాలిటీ, వాణిజ్య శాఖల తనిఖీలు నిర్వహిస్తే ఈ అక్రమ నిల్వలు, మాల్ప్రాక్టీసులు బయటపడతాయి.

## బోర్డు లేకుండా వ్యాపారం.. బహిరంగంగా ప్రకటనలకు వ్యతిరేకం

ఇప్పటివరకు ఈ షాపు ఎటువంటి వాణిజ్య సైన్‌బోర్డు లేకుండానే కొనసాగుతోంది. మున్సిపాలిటీకి చెల్లించాల్సిన ప్రకటన పన్ను రూ. 460 కూడా చెల్లించకుండా, బోర్డు తొలగించి యథేచ్ఛగా వ్యాపారం చేస్తున్నాడు. ఇది మున్సిపల్ చట్టానికి విరుద్ధం.

## అధికారుల కదలికలు ఎప్పటికి?

ప్రధాన రహదారిపై పోలీసు, రెవెన్యూ శాఖలు ఉన్నప్పటికీ, ఈ తరహా అక్రమ వ్యాపారం కన్నుగప్పినట్లు సాగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. పన్ను ఎగవేత, లైసెన్సు లేకుండా ముడిసరుకుల నిల్వ, అనధికారిక ఆహార సరఫరా, ప్రకటన చట్టానికి విరుద్ధంగా సాగుతున్న ఈ వ్యాపారంపై సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రజలకు అంతుచిక్కడం లేదు.

## కష్టంగా సంపాదించే ప్రజలకు.. దోపిడీగా మారుతున్న ఈ వ్యాపారం!

ఆదాయ పన్ను, జీఎస్టీ, వాణిజ్య శాఖ, మున్సిపాలిటీ, ఫుడ్ సేఫ్టీ అధికారుల చేతులెత్తేయడం వల్లే ఈ తరహా వ్యాపారాలు మరింత బలపడుతున్నాయి. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు, లేబుల్ లేని ప్యాకెట్ డ్రింకులు, అనధికారికంగా అమ్మకాలు, ఇవన్నీ రోజువారీ దృశ్యమవుతూనే ఉన్నాయి. దాని వెనుక కోట్ల రూపాయల అవకతవకలు ఉన్నా ఎవరూ పట్టించుకోకపోవడం దురదృష్టకరం.

**మరిన్ని ఆధారాల కోసం వేచి చూడండి..**

ఈ దుకాణానికి సంబంధించి పన్ను రికార్డులు, సరఫరాదారుల ఇన్‌వాయిసులు, నగదు లావాదేవీల ఆడిట్ కోసం సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ) ద్వారా వివరాలు కోరుతున్నాం. తదుపరి భాగంలో అధికారులు ఎలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో మరింత విశ్లేషించనున్నాం.

# రోడ్డు.. టెర్రర్

* జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు
* అతివేగం, నిర్లక్ష్యం కారణంగానే పెరుగుతున్న మృతుల సంఖ్య
* పోలీసులు తనిఖీలు చేస్తున్నా పట్టించుకోని వాహనచోదకులు



లోపలి పేజీల్లో..

## పూజారికి ఆర్థికసాయం



**ఇచ్ఛాపురం, జూన్7(వార్త):** తులసిగాం గ్రామానికి చెందిన సోనూ రౌలో గత కొన్ని ఏళ్లగా దేవాలయ పూజారిగా జీవనం సాగిస్తున్నారు. ఆయనకు నాలిక మీద పుండు అయ్యింది. డాక్టర్‌కి చూపిస్తే ఆపరేషన్ చేయాలి లేకుంటే క్యాన్సర్ గా మారే అవకాశం ఉందన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో ఆపరేషన్ కోసం అంత డబ్బు లేకపోవడంతో దాతలు సహాయం కోరగా తులసిగాం యువసేన ఫౌండేషన్, గ్రామ యువత కలిపి 24,600 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**-ప్రత్యేక నమాజ్ లో పాల్గొన్న జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్**

**శ్రీకాకుళం, జూన్7(వార్త):** త్యాగ నిరతికి ప్రతీక బక్రీద్ అని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మదాఖాన్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా నగరంలోని జామియా మసీదులో ప్రత్యేక నమాజ్లు శనివారం నిర్వహించారు. ఈ నమాజ్లో జేసీ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం జేసీ మాట్లాడుతూ ఇస్లాం మత ధర్మం ఐదు మౌలిక సూత్రాలపై ఆధారపడి ఉందని, ఇందులో ఏ ఒక్కదానిని విస్మరించినా విశ్వాసం పరిపూర్ణం కాదన్నారు. ముస్లింలు రెండో పెద్ద పండగగా జరుపుకొనే బక్రీద్ త్యాగాల సందేశాన్ని తెలియజేస్తుందన్నారు. దేవుడు చూపిన మార్గంలో నడవాలని ఈ పండగ తెలియజేస్తుందన్నారు. మానవ జీవితానికి పరామర్థం లభించాలంటే ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలన్నారు. ఇది కేవలం వేడుక మాత్రమే కాదు, భక్తి, త్యాగం, ప్రేమ, సహనం, సమానత్వం, మానవత విలువల రూపం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ ఇమామ్, ప్రభుత్వ ఖాజీ అబ్దుల్ వహాబ్, ఇమామ్ ముఫ్తి మొహమ్మద్. జియావుర్ రెహమాన్ రజ్వి, నగర టిడిపి మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ నిజాముద్దీన్, ప్రధానమంత్రి 15 సూత్రాల అమలు కమిటీ పూర్వపు సభ్యులు బహదూర్ బాషా, టిడిపి మైనార్టీ నాయకులు రోషన్ భాష, ఎండి రఫీ, ముబారక్, షాను, షఫీ, షేక్ తాజ్ అహమద్, భాషా ఖాన్, ఆర్. టి ఖాన్, ముస్లిం మత పెద్దలు, నగర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం, జూన్7(వార్త):** పట్టణంలోని ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.





కస్పా వీధి మసీదులో ఇమామ్ ఎండి అస్లాం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్ధన అనంతరం ముస్లిం మత పెద్ద జోహార్ ఖాన్ మాట్లాడుతూ. ఈద్ అల్-అధా అని కూడా పిలువబడే బక్రీద్, త్యాగానికి, దైవభక్తికి ప్రతీక అని అన్నారు. ఇది ప్రవక్త ఇబ్రహీం గొప్ప త్యాగాన్ని స్మరించుకునే రోజని, అల్లాహ్ ఆదేశానుసారం తనకు వృద్ధాప్యంలో జన్మించిన ఎంతో ప్రియమైన తన ఏకైక కుమారుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి సిద్ధపడిన ఇబ్రహీం ప్రవక్త అచంచలమైన విశ్వాసం అంకితభావాన్ని ఈ పండుగ మనకు గుర్తు చేస్తుందని అన్నారు. ఈ పండుగ త్యాగం చేయడం, మానవత్వం, దాతృత్వం సాటి మనుషుల పట్ల ప్రేమను పెంపొందించుకోవడానికి ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఈ రోజున పేదలకు, అవసరమైన వారికి సహాయం చేస్తూ, మన చుట్టూ ఉన్నవారికి ఆనందాన్ని ఇస్తూ, వారి కష్టాల్లో పాలు పంచుకోవాలని అన్నారు. ఈ పండుగ ఐకమత్యాన్ని, సౌభ్రాతృత్వాన్ని చాటుతుందని వివరించారు. నిస్వార్థ సేవ, త్యాగం ద్వారానే నిజమైన శాంతి సంతోషం లభిస్తాయన్నదే బక్రీద్ పండుగ బోధించే ప్రధాన సందేశమని చెప్పారు. మనలో ఉన్న చెడు ఆలోచనలను, స్వార్థాన్ని త్యాగం చేసి, మంచి మనసుతో ఇతరులకు సహాయం చేసినప్పుడే ఈ పండుగ అసలైన ఆశయం నెరవేరుతుందని అన్నారు. ఈ శుభదినాన, అల్లాహ్ ఆశీస్సులు అందరిపై ఉండాలని, అందరి జీవితాలు సుఖశాంతులతో నిండి ఉండాలని, ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందంతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అలీమ్ ఖాన్, హెచ్ఎం అబ్దుల్లా, బషీర్,అమీర్ అలీ, యూసఫ్ ఖాన్, షకీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో స్వర్ణభారతి ప్రభంజనం



**ఇచ్ఛాపురం, జూన్7(వార్త):** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాల్లో స్వర్ణ భారతి జూనియర్ కాలేజ్ ఇచ్చాపురం విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారు. ప్రథమ సంవత్సరంలో ఇచ్చాపురం టౌన్ ఫస్ట్ ను సాధించారు. డి దీపిక 464( ఎం పి సి) కె.కుసుమ 463, ఈ గీత 463,అయేషా 431(బై పి సి) , డి .దేవి 430( బై పి సి) , గీతా రానా 428 (బై పి సి) ఉత్తమ మార్కులతో ప్రతిభను కనబరిచారు. కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో స్వర్ణ భారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు కోసం ముందస్తు ప్రణాళికలో ఏర్పరచుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు. తదనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ చాట్ల సుజాత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్ష్యంతో ముందుకు వెళ్లాలని మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ చాట్ల రాము రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్స్ జల్లు జయప్రకాష్, కే.సందీప్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పెంటపాలమ్మ అమ్మవారికి కుంకుమ పూజలు



**పలాస, జూన్ 7(వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల పదోవార్డు పొందరవీధిలో పెంటపాలమ్మ జాతర మహోత్సవం సందర్భంగా శనివారం ఘనంగా కుంకుమ పూజలు అన్ని వీధుల మహిళలుచే నిర్వహించారు.ముందుగా ఉదయం 9 గంటలకు రెండో రోజు అమ్మవారికి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. అన్ని రకాల పండులు,పువ్వులు తో పూజలు చేసి దర్శనం చేసుకున్నారు. అన్ని వీధుల్లో పగటి వేదాలు,స్టేజి వేషాలు తో సందడి చేశారు.పులి,కాళికా వేషాలు,ధూమ్ దడక తో వీధుల్లో ఊరేగి0పుగా వెళ్లారు.రాత్రికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెంట సంజీత్,విజయ్,ఉమాకాంత్, శానుముఖరావు, నాగరాజు,శివ, భగీరధి, అనిల్, కృష్ణ, రాజేంద్ర, గిరి, రాము, సతీష్, నవీన్, అజయ్, సాయి, విశ్వనాథం తదితరులు ఉన్నారు.

# శాలిహుండంలో యోగా వైభవం

**పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్**

**శాలిహుండం (గార), జూన్7(వార్త):** విశాఖపట్నంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముందు రాష్ట్రవ్యాప్తంగా యోగా ఉత్సవాలు ఊపందుకున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో శుక్రవారం గార మండలంలోని చారిత్రక బౌద్ధ క్షేత్రం శాలిహుండంలో యోగాసనాల అభ్యాసన కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ 'ఈనెల 21న విశాఖలో మోదీ సారథ్యంలో ఐదు లక్షల మందితో భారీ యోగా కార్యక్రమం నిర్వహించనున్నాం. ప్రస్తుతం 150 దేశాల్లో యోగా దినోత్సవాన్ని జరుపుతున్నారు,ఇది భారతీయ సంస్కృతిలో వేల సంవత్సరాలుగా ఉన్న ప్రాచీన ప్రక్రియ ,మోదీ కృషి వల్లే యోగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది,ప్రపంచ దేశాలకు యోగా ప్రాముఖ్యాన్ని తెలియజేసిన ఘనత ఆయనకే దక్కుతుంది అని తెలియజేశారు. ప్రతిరోజు యోగాసనాలు వేయటం దినచర్యలో భాగం చేసుకుంటే శారీరక మానసిక ఆరోగ్యం కలుగుతుందని,శాలిహుండం వంటి రెండవ శతాబ్దం కాలం నాటి బౌద్ధ క్షేత్రంలో ప్రశాంత వాతావరణంలో యోగా చేయడం మంచి అనుభూతినిచ్చిందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ 'గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. జిల్లాలో నాలుగు చారిత్రక ప్రదేశాలలో యోగ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని తల పెట్టామని ఇందులో భాగంగా ఇటీవల డచ్ బంగ్లాలో జరిగిన జిల్లా స్థాయి యోగా కార్యక్రమం విజయవంతమైంది. ఇప్పుడు శాలిహుండంలో రెండవ కార్యక్రమాన్ని అదే స్థాయిలో నిర్వహించాం. త్వరలో కళింగపట్నం లో కూడా ఇంతే వైభవంగా చేస్తాం. జూన్ 21న విశాఖలో జరగనున్న ప్రధాని మోదీ కార్యక్రమాన్ని మనం కూడా విజయవంతం చేయాలి" అని వివరించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ



ప్రస్తుత కాలంలో యువత చెడు మార్గాలవైపు ఆకర్షితమవుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో యోగా వారిని క్రమశిక్షణతో, ఆరోగ్యపరంగా మంచి మార్గంలో నడిపిస్తుంది. శాలిహుండం వంటి చారిత్రక ప్రదేశాల్లో ఇలాంటి ఆరోగ్యదాయక కార్యక్రమాలు జరగడం శుభపరిణామం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆయుష్ అధికారి డా.జగదీష్,డా.ఉత్తమ్ రాజ్ రాణా, వివిద యోగా సంస్థలు ల గురువులు తంగి స్వాతి,కొంక్యాణ మురళీ,యోగా గురువు మురళి, గాయత్రి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సురేంద్ర ,కల్పన, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు స్వచ్ఛంద సంస్థలు ,యోగ శిక్షణ కేంద్రాల సభ్యులు,పరిసర ప్రాంత గ్రామాల నుండి ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 10 వరకు ఏపీ సేవా పోర్టల్ సేవల నిలిపివేత

**ఇచ్ఛాపురం, జూన్7(వార్త):** ఏపీ సేవా పోర్టల్ ఈ నెల 7 నుంచి 10 వరకు మెయింటెనెన్స్‌లో ఉన్నందున దిగువ తెలిపిన సర్విస్ లు నిలిపివేసియున్నారని మున్సిపల్ కమిషనర్ రమేష్ ఒక ప్రకటన లో తెలిపారు.. ఆదాయ ధృవీకరణ పత్రం , ఇంటిగ్రేటెడ్ ధృవీకరణ పత్రం , భూమిమ్యూటేషన్, రేషన్/రైస్ కార్డు లు, ఇల్లు స్తలాల పట్టాలు సీనియర్ సిటిజన్ కార్డు, వివాహ ధ్రువీకరణ పత్రం, రేవెన్యూ వాటర్ టారీ క్స్ మున్సిపల్ సేవలు, మత్స్య శాఖ సేవలు నిలిపివేశారన్నారు.

## రేపు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానం

**శ్రీకాకుళం, జూన్7(వార్త):** జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 179 మంది పదవ తరగతి, 35 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధాన కార్యక్రమం ఈ నెల 9న ఉదయం 9 గంటలకు. 80 ఫీట్ రోడ్ లో గల ఆనందమయి కళ్యాణమండపంలో జరగనుంది. కార్యక్రమానికి ఎంపిక చేయబడ్డ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరుకావలెను. ఎంపిక కాబడిన విద్యార్థులు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు, బ్యాంకు బుక్ జిరాక్స్ తీసుకురావాలి.



## విశాఖ జోన్‌లో ఇచ్ఛాపురంను కలపాలి

**ఇచ్ఛాపురం, జూన్7(వార్త):** కొత్తగా ఏర్పాటు అయిన విశాఖపట్నం జోన్ లో ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ వరకు కలపాలని రైల్వే పోరాట కమిటీ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి కోరారు. ఈ మేరకు స్టేషన్ మాస్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే ఖుర్ధ డివిజన్ లో ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇచ్ఛాపురం వరకు కలిపితే రాష్ట్రం మొత్తం ఒకే జోన్ పరిధిలో ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బస్ స్టేషన్లలో లీజుకు ఖాళీ స్థలాలు

**ఇచ్ఛాపురం, జూన్7(వార్త):** ప్రజా రవాణా సంస్థ విజయనగరం జోన్ పరిధిలో గల శ్రీకాకుళం జిల్లాలో వివిధ బస్టేషన్లలో 06 ఖాళీ స్థలాలను 15 ఏళ్లకు లీజుకు ఇచ్చే ప్రాతిపదికన టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో ఇచ్ఛాపురం బిట్-3, 1,113 చదరపు గజాలు, టెక్కలి బిట్-1, 5378 చదరపు గజాలు, బిట్-2, 5378 చదరపు గజాలు, ఆమదాలవలస పాత బస్ స్టేషన్ లో బిట్-1, 3750 చదరపు గజాలు, బిట్-2, 3750 చదరపు గజాలు, ఎచ్చెర్లలో బిట్-1, 1162 చదరపు గజాల ఖాళీ స్థలాలు లీజుకు ఇస్తామన్నారు. ఈ ఖాళీ స్థలాల వివరాలపై, ఈ నెల 10వ తేదీ ఉదయం గం.11.00లకు శ్రీకాకుళం బస్ స్టేషన్లో రెండవ అంతస్తులో గల డ్రైవర్ల శిక్షణా కళాశాలలో ప్రీ బిడ్డర్ల సమావేశం నిర్వహించబడును. టెండర్ డాక్యుమెంట్లు, స్థలాల వివరాలు వాటికి సంబంధించిన డ్రాయింగ్ ఆర్టీసీ వెబ్ సైట్లో పొందుపర్చినట్టు తెలిపారు. బిడ్ సంబంధిత డాక్యుమెంట్లు ఈనెల 17వ తేదీ ఉదయం గం.10.30 ల నుండి మధ్యాహ్నం గం.02.00ల వరకు ఆఫ్ లైన్ లో సమర్పించ వచ్చును. అర్హత కల్గిన బిడ్లు అదే రోజు మధ్యాహ్నం గం.03.00 లకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారి కార్యాలయం, జోనల్ వర్క్ షాప్, వి టి అగ్రహారం, విజయనగరం వద్ద ఖరారు చేయబడునని చెప్పారు. ఔత్సాహిక వ్యాపారవేత్తలు టెండరులో పాల్గొని ఈ సదవకాశాన్ని వినియోగించు కోవలసినదిగా కోరారు. మరిన్ని వివరాలకు డిప్యూటీ ఈఈ , శ్రీకాకుళం 93460 45369 నెంబరులో సంప్రదించాలని చెప్పారు.

## స్కాలర్ షిప్‌కి ఇద్దరు విద్యార్థుల ఎంపిక

**ఇచ్ఛాపురం, జూన్7(వార్త):** ప్రతీ సంవత్సరం నిర్వహిసించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ స్కీమ్ పరీక్షల్లో స్థానిక సురంగి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల తరుపున ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. బడియ.కీర్తన, జాని విష్ణు ప్రియ.లు ఎంపికయ్యారు. ఇది జాతీయ స్థాయిలో నిర్వహించే స్కాలర్ షిప్ పరీక్ష..ఈ సందర్భంహెడ్ మాస్టర్ సూర్య, విద్యా కమిటీ చైర్మన్ ఆశి. లతా రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, ఆశి. గౌరి శంకర రెడ్డి, వజ్రపు .వెంకటేష్ ,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించండి

**ఇచ్ఛాపురం, జూన్7(వార్త):** కవిటి మండలం లోని సుమారు 22 గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అర్ టి సి బస్సు సదుపాయం ఏర్పాటు చేయగలరని సీడప్ మాజీ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి కోరారు. ఈ మేరకు విశాఖపట్నం డివిజన్ ఈడికి లేఖ రాసారు, సోంపేట, కంచిలి మార్గంలో-మంగళవారం సంత నుండి: శవసానపుట్టుగా, రాపాక పుట్టుక, ఇంటి వెనక పప్పుగ, దాసరిపుట్టుగా, కుర్రాయి పుట్టుగ, సిలగాం, కొండి పుట్టుగ, లండారిపుటుగ, కొత్తపుట్టుగా, కన్ను పుట్టుగ, జీ.కరాపడు, పొందూరు పుట్టుగ, ఎర్ర గోవింద పుట్టుగ, సూరి పుట్టుగ, బల్ల ఎర్ర గోవింద పుట్టుగా, బింగి పుట్టుగా, గోవింద పుట్టుగా, సూరి పుట్టుగ, మెలియాపుట్టుగ, డొంక పుట్టుగ, బొన్న పుట్టుక, జగతి,కవిటి. గ్రామాలను కలుపుతూ బస్ వేయాలని కోరారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించి సదరు అంశాన్ని ఒక లెటర్ ద్వారా తెలియజేయమని కోరారు, ఈ రోజు సోంపేట నుండి కంచిలి మార్గంలో మంగళవారం సంత వద్ద హైవే నుండి సవాశానపుట్టుగ మార్గంలో జగతి నుండి కవిటి వరకూ సుమారు 22 గ్రామాలను అనుసంధానం చేస్తూ రాను -పోను బస్సు సదుపాయం ఏర్పాటు చేయగలరని లెటర్ ద్వారా తెలియజేయడమైనది, తద్వారా విద్యార్థులకు, సాధారణ ప్రయాణికులకు, రోగులకు, చిరు వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పోలారావు కుటుంబానికి పరామర్శ

**ఇచ్ఛాపురం, జూన్7(వార్త):** బెల్లుపడ పెద్దకంసాల వీధి 12వ వార్డ్ కౌన్సిలర్ బుద్దేపు ఆదిలక్ష్మి అన్నయ్య ఎదురు పొలారావు ఇటీవలి మృతి చెందారు.ఆ కుటుంబాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్య లక్ష్మీ, పిట్ట మామయ్య, నీలాపు ఢిల్లీ, నూకయ్య, చిట్టిబాబు, ఉప్పాడ రాజా రెడ్డి తదితరులు ఉన్నారు.



# అప్పలరాజు ఖబడ్దార్

-నీ లీలలు అందరికీ ఎరుకే

-అల్లుడు ట్యాక్స్ నిరూపిస్తే దేనికైనా సిద్ధం!

-ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు



**పలాస, జూన్ 7 (వార్త):** మాజీ మంత్రి అప్పలరాజు లీలలు అందరికీ తెలుసని, నోరు అదుపులో పెట్టుకోకపోతే నీకు తగిన శాస్తి చెప్తామని అప్పలరాజు ఖబర్దార్ అని, అల్లుడు ట్యాక్సు ఎక్కడైనా నిరూపిస్తే తాము దేనికైనా సిద్ధపడతామని, పలాస వ్యాపారాలతో అల్లుడుకు సంభదం ఏమిటని ఎపిటిపిసి చెర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. ఆయన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఇసుక, మట్టి, కంకర, మద్యం దందాలను నిరూపించగలవా అని ప్రశ్నించారు. మద్యం క్వార్టర్కై పది రూపాయలు అధనపు వసూళ్లు అంటున్నారని మీరు మేము రెండు బందాలుగా పరిశీలిద్దామని, ఎక్కడైనా అలా జరుగుతుంటే వారిపై చర్యలు తీసుకుందామన్నారు. ఏ వ్యాపారంలోనాయినా తప్పు జరిగితే సంభందిత శాఖ చర్యలు తీసుకుంటుందని చెప్పడానికి నీవు ఎవరని ప్రశ్నించారు. తప్పు జరిగితే పట్టుకొని కేసులు పెట్టుంచుకో అని సవాల్ విసిరారు. ఇన్ కంట్యాక్స్ చెల్లించిన వైద్యుడువు పేదలకు అందాల్సిన రేషన్ తెల్లకార్డు ద్వారా రేషన్ సరుకులు తీసుకొన్న దొంగవు నీవు అందరికి నీతులు చెబుతావాని మండిపడ్డారు. పలాసలో డంప్ చేసిన ఇసుక అంతా నీవు అమ్ముకోవడం వాస్తవం కాదాని ప్రశ్నించారు. కంకర అంతా అమ్ముకొని బోడికొండలను చేసింది వాస్తవం కాదాని ప్రశ్నించారు. గత ఐదేళ్లు నీకు, నీ భార్యతో పాటు ఆ నలుగురుకు పలాస ప్రజలు ట్యాక్సు కట్టారన్నారు. ప్రతీ సారి అల్లుడు ట్యాక్స్ అంటే మేము కూడా నీ భార్య ట్యాక్స్ అని అనగలమన్నారు. విసికి ఉన్న వ్యాపారాలు చూసుకొవడానికే సమయం సరిపోదనే సంగతి నీకు తెలుసా అని ప్రశ్నించారు. గౌతు కుటుంభానికి పలాసలో కొత్తగా కట్టిన ఇళ్లు తప్ప మరొక ఆస్తి లేదన్నారు. అప్పలరాజు తెల్లకార్డు ద్వారానే రాజా లాడ్జీ కొనుగోలు చేశారా అని ప్రశ్నించారు. విసి గ్లో సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు తప్పితే ఇటువంటి ట్యాక్సు తీసుకోవడం తెలియదన్నారు. అప్పలరాజు పాలనలో ఎంఐజ లేఅవుట్లో ఎకరాలు ఆస్తి కొట్టేయడం, వ్యాపారులు వద్ద ట్యాక్సు వసూలు చేయడం అందరికి తెలిసిందేనన్నారు. 2019లో అల్లుడు ట్యాక్స్ పాట పాడి సెక్సన్ అయ్యాయని 2025లో కూడా అదే పాట పాడి సెక్సన్ కావాలని చూస్తున్నావని గతంలో కంటే మరింత పరాభవం ఎదురుకుంటావని హెచ్చరించారు. నీ పాలనలో సాగునీరు, తాగునీరు అందివ్వలేకపోయావని, ఒక ఆడపిల్ల ఎమ్మెల్యే అయిన తరువాత వలాస ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించి కోట్లదిరూపాయలతో అభివద్ధి పనులు చేపడుతుంటే ఓర్వలేక పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నారన్నారు. వ్యాపారులు తప్పు చేసి వారిపై కేసులు కట్టించి శిక్షించు అంతేకాని విసి, గౌతు కుటుంభంపై నింధలు వేస్తే దానికి తాము ధీటుగా సమాదానం చెప్పడమే కాకుండా అప్పలరాజుపై పరువునష్టం దావా కూడా వేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మల్లా శ్రీనివాసరావు, లొడగల కామేశ్వరరావు, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, గాలి క్రిష్ణారావు, చిన్ని, సవర రాంబాబు, యవ్వారి మోహనరావు, పైల చక్రధర్, గురిటి సూర్కనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలతో ఎవరైనా అమర్యాదగా ప్రవర్తిస్తే శిక్ష తప్పదు



**పలాస, జూన్ 7(వార్త):** మహిళల పట్ల ఎవరైనా అమర్యాదగా, నీచంగా ప్రవర్తిస్తే చట్టపరమైన శిక్ష తప్పదని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. శనివారం తన కార్యాలయంలో మాట్లాడుతూ మహిళల పట్ల ఆమర్యాదగా, అగౌరవంగా ప్రవర్తిస్తే శిక్ష తప్పదని సీఎం మాట ఇచ్చి, జగన్మోహన్ రెడ్డి భార్య భారతి రెడ్డి పైన మన కార్యకర్త ఒకరు అవమా నిస్తే, హద్దులు మీరు మాట్లాడినందుకు తప్పు చేస్తే తన మన బేధం లేకుండా శిక్ష పడే విధంగా చర్యలు తీసుకున్నారని గుర్తు చేసారు. అమరావతి మహిళల పట్ల నీతాచి, నీచంగా మాట్లాడిన జర్నలిస్టుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మాలాంటి ఎంతోమంది మహిళలకు ప్రేరణ అమరావతి మహిళలని అన్నారు. ఈ విషయమై మహిళా కమిషనర్ రాయిపాటి శైలజ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా జగన్నాథస్వామి కళ్యాణ మహోత్సవం



**ఇచ్ఛాపురం, జూన్7(వార్త):** జగన్నాథస్వామి దేవాలయంలొ వేంచేసియున్న రుక్మిణి, సత్యభామ సమేత వేణుగొపాలస్వామి వారి పాంచహ్నిక దివ్యతిరు కళ్యాణ మహొత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శనివారం ఉదయం ప్రాతఃకాల పంచామృతాభిషేకాలు, సాయంత్రం 6 గం లకు అంకురార్పణ - ధ్వజారోహణం నిర్వహించారు.. అనంతరం స్వామివారి దివ్య తీరు కళ్యాణ మహొత్సవం, విశేష హొమాలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు పూజారులు,కమిటీసభ్యులు ఏర్పాట్లు చేశారు.

## పెంటపోలమ్మ తల్లి సంబరాలకు పూర్తిస్థాయిలో సహకారం

**పలాస, జూన్ 7(వార్త) :** పెంట పోలమ్మ తల్లి జాతర సందర్భంగా సంబరాలకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. శనివారం పెంట పోలమ్మ అమ్మవారి సంబరాలు దర్శించుకుని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. కాశీబుగ్గ పెంట వీధి, పొందర వీధి తదితర అమ్మ వారి మహొత్సవ సంబరాలు జరిగే ప్రాంతాలను, కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి, నిశితంగా పరిశీలించారు. శానిటేషన్, వాటర్ సప్లై, లైటింగ్ తదితర ఏర్పాట్లను ఆయా విభాగాలతో సమీక్షించారు. ఏర్పాట్ల విషయమై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పురపాలక సంఘం తరఫున చేసిన ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ, మరింత మెరుగైన శానిటేషన్ అందించాలని ఆదేశించారు. స్థానిక పలాస శాసనసభ్యులు గౌతు శిరీష, న్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఆదేశాలతో రేపటి నుంచి పెంట వీధి సచివాలయంలో కంట్రోల్ రూమ్, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, భక్తులకు ఎలాంటి




అసౌకర్యం లేకుండా చూస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కమిషనర్ రామారావు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక శోభతో, ప్రశాంతమైన వాతావరణంలో ఈ జాతరను పురప్రజలందరూ దిగ్విజయంగా జరుపుకోవాలని, ప్రెంట పోలమ్మ తల్లి ఆశీస్సులు పలాస కాశీబుగ్గ పురజను లపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## మహిళలకు రక్షణగా శక్తి యాప్

**శ్రీకాకుళం, జూన్7(వార్త):** మహిళలకు రక్షణగా శక్తి మొబైల్ యాప్ ఉపయోగపడుతుందని శక్తి టీం పోలీసు సిబ్బంది విస్తృతంగా శక్తి యాప్ గురించి అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు శనివారం శ్రీకాకుళం , టెక్కలి, కాశీబుగ్గ పోలీసు సబ్ డివిజన్ పరిధిలో పబ్లిక్ ప్రదేశాలు, షాపింగ్ మాల్ లో శక్తి టీమ్ సిబ్బంది శక్తి యాప్ తో మహిళలు,కు రక్షణ భద్రత ఉంటుందని కావున ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ కావాలని శక్తి బృందాలు మహిళలు తెలియజేశారు. ఈ సందర్భంగా శక్తి యాప్ టీమ్ సిబ్బంది మాట్లాడుతూ శక్తి యాప్ యొక్క ప్రయోజనాలు సేవలు వివరించి మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి అప్ ద్వారా 100,112 మరియు ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని ,మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ ఒక అయధం గా పనిచేస్తుంది అన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ విద్యార్థులు ఈ యొక్క ఫోన్లో డౌన్లోడ్,రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.



## మెసేజ్ వస్తే గురుకులాల్లో చేరండి

**శ్రీకాకుళం, జూన్7(వార్త):** అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను గురుకుల ఎంట్రన్స్ టెస్ట్ రాసి, ఉత్తమ ర్యాంకులు పొంది ఎంపిక కాబడిన 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము విద్యార్థిని/విద్యార్థులు అప్లికేషను నందు నమోదు చేసిన ఫోన్‌నెంబర్‌కి మెసేజ్ రూపంలో గానీ సంబంధిత పాఠశాల/ కళాశాల నుంచి సమాచారం తెలియజేస్తామని జిల్లా కో-ఆర్డినేటర్ గుంపుల గ్రేస్ తెలిపారు. విద్యార్థిని/విద్యార్థులు మీకు సమాచారం అందిన వెంటనే నేరుగా పాఠశాల/కళాశాలకు వెళ్లి సీటు ఖరారు చేసుకోవాలని ఆమె కోరారు. ఇతర వివరములకు 9701736862/ 833 1005217 నెంబర్ల ఫోన్ చేసి సమాచారం పొందాలని సూచించారు.

## శ్రీకాకుళం



# కేశవరావు సంతాప సభ

**శ్రీకాకుళం, జూన్ 7 (వార్త):** చత్తీస్గడ్ అడవులలో ఇటీవల ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు సంతాప సభ శనివారం శ్రీకాకుళంలోని క్రాంతి భవన్ (సిపిఐ జిల్లా కార్యాలయం)లో నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ అధ్యక్షత వహించారు. సభ ప్రారంభంలో అమరవీరుల బంధు మిత్రసంఘం రాష్ట్ర నాయకుడు జోగి కోదండం.. కేశవరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి. ప్రసాద్ మాట్లాడుతూ కేశవరావు మృతదేహాన్ని కుటుంబానికి ఇవ్వకపోవడం హిందూ ధర్మానికి, మానవత్వానికి వ్యతిరేకమని అన్నారు. ఈ సభలో సిపిఐ నేత తిరుపతిరావు, సిపిఐ (యం) నుండి కె. మోహనరావు, సిపిఐ (ఎంఎల్) నుండి తాండ్ర అరుణ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, సామ్నా రాష్ట్ర నాయకుడు నల్లి ధర్మారావు, సి.ఎల్.సి జిల్లా అధ్యక్షుడు పత్రి దానేసు, దాసరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల ధర్నా

* మాన్యువల్‌గా కౌన్సెలింగ్ నిర్వహించండి
* ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు

**శ్రీకాకుళం, జూన్ 7 (వార్త):** సమస్యలు పరిష్కరించాలని మాన్యువల్ కౌన్సెలింగ్ చేపట్టాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శనివారం జిల్లా కేంద్రంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక ప్రతినిధులు మాట్లాడుతూ వెబ్ ఆప్షన్లను బాయ్‌కట్ చేయాలన్నారు. గతంలో రాష్ట్ర విద్యాశాఖ ఇచ్చిన హామీకి భిన్నంగా సెకెండరీ గ్రేడ్, లాంగ్వేజ్ పండిట్లు, పీఈటీల బదిలీలకు వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ పూనుకుందని చెప్పారు. ఇచ్చిన హామీ ప్రకారం మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వ హించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యా శాఖ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఆదివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని.. భవిష్యత్తులో పోరాటాన్ని ఉధృతం చేస్తామని సంఘ ప్రతినిధులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఎస్.కిషోర్ కుమార్, టి.ము రళీమోహన్, ఎం.మధన్‌మోహన్, జి.వెంకటరమణ, బాబూరావు, శివరాంప్రసాద్, డి.కేశవరావు, పి.రాజశేఖర్, వై.ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆమదాలవలస ఎంఈవో కార్యాలయం వద్ద, రణస్థలం ఎంఈవో కార్యా లయం వద్ద ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు.

# రోడ్డు..టెర్రర్

* జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు
* అతివేగం, నిర్లక్ష్యం కారణంగానే పెరుగుతున్న మృతుల సంఖ్య
* పోలీసులు తనిఖీలు చేస్తున్నా పట్టించుకోని వాహనచోదకులు



**శ్రీకాకుళం క్రైం, జూన్ 7 (వార్త):** జిల్లాలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతునే ఉన్నాయి. ప్రమాదాలు అరికట్టేందుకు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశాలతో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది నిత్యం వాహన తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా కొందరు వాహనచోదకులు నిర్లక్ష్యం, అతివేగం, నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాలు అధికమవుతున్నాయి. పైడిభీమవరం నుంచి ఇచ్ఛాపురం జాతీయ రహదారిపై ఎక్కడో ఓ చోటు ప్రమాదాలు సంభవిస్తునే ఉన్నాయి. పోలీసులు ఎక్కడికకక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినా, హెచ్చరిక బోర్డులు పెట్టినా వాహనచోదకులు పట్టించుకోవడం లేదు. జాతీయ రహదారిపై ఆటోలు అతివేగంగా, పరిమితికి మించి ప్రయాణికులకు ఎక్కించుకుని వెళుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. జిల్లాలో శనివారం ఒక్కరోజు రెండు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మహిళలు మృతి చెందారు. పోలాకి మండలం రాజపురం గుల్లవానిపేట మార్గంలో ట్రాక్టర్‌ను తప్పించ బోయి బైక్ అదుపు తప్పి వృద్ధురాలు మృతి చెందింది. బెలమర గ్రామానికి చెందిన గొర్లె తిరుపతిరావు బైక్‌పై నవగాన ఆదిలక్ష్మి(60) వెనుక కూర్చొని వెళుతుండగా.. మట్టి ట్రాక్టర్‌ను తప్పించ బోయి బైక్ అదుపు తప్పి ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అలాగే రణస్థలం మండలం దన్నానపేట జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కమ్మసిగడాం గ్రామానికి చెందిన కొరాడ సాయి(30) మృతి చెందింది. రోడ్డును క్రాస్ చేస్తుండగా వెనుక నుంచి వచ్చిన లారీ ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

### మెగా వైద్య శిబిరానికి

# భారీ స్పందన

* మెరైన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ
* ఉచిత ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు



**సోంపేట/శ్రీకాకుళం క్రైం, జూన్ 7 (వార్త):** సోంపేట మండలం ఉప్పలాం పంచాయతీ ఎక్కువురు గ్రామం లో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంలో కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ డి.ఐ.జి గోపీనాథ్ జెట్టి, విశాఖపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ ఎడిషనల్ ఎస్పీ జి.బి.ఆర్ మధుసూదన్ రావు ఆదేశాల మేరకు, బారువ కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ మెరైన్ సి.ఐ వి.రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. వాసుదేవరావు, డాక్టర్ ఇ. చైతన్య పాల్గొని వైద్యసేవలు అందజేశారు. సుమారు 200 మందికి షుగర్ బిపి ఈసీజీ గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించి గైనిక్, ఆర్థో, జనరల్ వ్యాధులు పై చికిత్స అందించి, ఉచితముగా మందులు పంపిణీ చేసి తీర ప్రాంతంలో పరిస్థితులకు అనుకూలమైన ఆరోగ్య సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బడే తమ్మారావు వాసుపల్లి కృష్ణారావు బడే సూర్యనారాయణ వడ్డీ.వాసు, బడే ఈశ్వరరావు కొండా ముకుందరావు, మైలపల్లి మాధవరావు, మాకు పల్లి పాపారావు బడే జానకి రామ్, మెరైన్ ఎస్సైలు ఎస్ శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్ ఏ ఎస్ ఐ లు మాధవ రావు, కోదండరావు, సిబ్బంది, బట్టిగల్లూరు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# శాలిహుండంలో యోగాసనాలు












Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546